Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

9440662699

# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు
- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుట(Vol) : 6 సంచిక (Issue): 19, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) శుక్రవారం, 12-07-2024

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# సీఎం చంద్రబాబు నాయుడుతో బిపీసీఎల్, విన్ ఫాస్ట్ కంపెనీ ప్రతినిధుల భేటీ

- సీఎం చంద్రబాబు నాయుడుతో బిపీసీఎల్, విన్ ఫాస్ట్ కంపెనీ ప్రతినిధుల భేటీ
- రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చ

**రాజధాని వార్తలు, అమరావతి:** పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ అత్యుత్తమ గమ్యస్థానం అని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. సచివాలయంలో బిపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులతో బుధవారం సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు.

రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చించారు. రాష్ట్రంలో ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుపై బిపీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణకుమార్, సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు రూ.60 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. చంద్రబాబు తన డిల్లీ పర్యటన సందర్భంలో కేంద్ర పెద్దలతో బీపీసీఎల్ పెట్టుబడులపై చర్చించారు. వాటికి కొనసాగింపుగా నేడు బిపీసీఎల్ ప్రతినిధులతో భేటీ అయ్యారు.

**ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ -**

ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు 4-5 వేల ఎకరాలు అవసరం ఉంటుందని కంపెనీ ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. అసవరమైన భూములు కేటాయిస్తామని...90 రోజుల్లో ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన పూర్తి





ప్రణాళికతో రావాలని కంపెనీ ప్రతినిధులను ముఖ్యమంత్రి కోరారు. అక్టోబర్ నాటికి ఫీజిబిలిటీ రిపోర్ట్ తో వస్తామని బిపీసీఎల్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం విన్ ఫాస్ట్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశం అయ్యారు. విన్ ఫాస్ట్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో వియత్నాంలో పేరున్న సంస్థ. ఈ సంస్థ సీఈవో పామ్ సాన్ చౌ తో పాటు సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు.

**ఈవీ, బ్యాటరీ తయారీ ప్లాంట్**

ఈవీ, బ్యాటరీ తయారీ ప్లాంట్ ను ఏపీలో నెలకొల్పాలని చంద్రబాబు వారిని కోరారు. ప్లాంట్ కు అవసరమైన భూమి, ఇతర మౌళిక సదుపాయాల కల్పనకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలా సహకరిస్తామని...పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా కోరారు. అంతకు ముందు బిపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి విందు ఇచ్చారు

rajadhanivartalu.com

# రాష్ట్రంలో వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు బీపీసీఎల్ సిద్ధం.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్



- రాష్ట్రంలో వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు బీపీసీఎల్ సిద్ధం.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్
- రాష్ట్రంలో రూ. 75వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు బీపీసీఎల్ సిద్ధం.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు
- చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు క్యూ...

**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ సిద్ధంగా ఉన్నట్లు కంపెనీ ప్రతినిధులు సీఎం చంద్రబాబుతో చెప్పారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో బీపీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణకుమార్, సంస్థ ప్రతినిధులు సమావేశమైనట్లు మంత్రి చెప్పారు. పరిశ్రమల శాఖ మంత్రిగా ఈ కంపెనీ ప్రతినిధులను ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేయడంలో తన వంతు పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉందని మంత్రి తెలిపారు.

ఈ సమావేశంలో ప్రధానంగా ఏపీలో ఆయిల్ రిఫైనరీ పరిశ్రమ ఏర్పాటుచేసే విషయంపై చర్చించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ. లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు బీపీసీఎల్ సిద్ధంగా ఉందన్నారు. మొదటగా రూ. 50 వేల నుండి 75 వేల కోట్లు పెట్టుబడులు పెడతారని.. ఆ తర్వాత రూ. లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు బీపీసీఎల్ కంపెనీ ఆసక్తి చూపుతున్నట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇందుకోసం మూడు ప్రాంతాలను పరిశీలిస్తారన్నారు. 90 రోజుల తర్వాత మళ్లీ సీఎం చంద్రబాబుతో కంపెనీ ప్రతినిధులు సమావేశమవుతారన్నారు. అప్పుడు ఆయిల్ రిఫైనరీ పరిశ్రమ ఎక్కడ ఏర్పాటుచేసేది నిర్ణయం తీసుకుంటామన్నారు. సీఎం చంద్రబాబు, బీపీసీఎల్ ప్రతినిధుల సమావేశం ఎంతో ఉత్సాహంగా సాగిందన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు క్యూ కడుతున్నట్లు మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబు కంపెనీ ప్రతినిధులకు విందు ఇచ్చారన్నారు.

BUY / SELL CAPITAL AMARAVATI CRDA
LPS PLOTS - 9440662699

# ఏపీలో రూ. 4 వేల కోట్ల పెట్టుబడులకు విన్ ఫాస్ట్ ఆసక్తి



**రాజధాని వార్తలు, అమరావతి:** ప్రపంచంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో పేరున్న విన్ ఫాస్ట్ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు సీఎం చంద్రబాబుతో చెప్పారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి విన్ ఫాస్ట్ సంస్థ సీఈవో పామ్ సాన్ చౌ, సంస్థ ప్రతినిధులు సమావేశమైనట్లు మంత్రి టి.జి తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రిగా ఈ కంపెనీ ప్రతినిధులను ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేయడంలో తన వంతు పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉందని మంత్రి తెలిపారు. వియత్నాంలో ఎంతో పేరుగాంచిన ఈ సంస్థ ఏపీలో రూ. 4 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సీఎం చంద్రబాబుతో చర్చించినట్లు మంత్రి చెప్పారు.

ఉమ్మడి కర్నూలు జిల్లా ఓర్వకల్లులో కానీ క్రిష్ణపట్నంలో కానీ ఎలక్ట్రానికి వెహికల్, బ్యాటరీ తయారీ ప్లాంట్‌ను పెట్టే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అన్నివిధాలా అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చంద్రబాబు చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు. 30 రోజుల తర్వాత రాయితీలపై చర్చించి అంతా ఒకే అయితే కంపెనీ ఎక్కడ ఏర్పాటుచేసే విషయం తెలుస్తుందన్నారు.

చంద్రబాబు నాయుడు సీఎం అవ్వడంతో పారిశ్రామికవేత్తలు ఏపీకి తరలివస్తున్నారన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబు కంపెనీ ప్రతినిధులకు విందు ఇచ్చారని మంత్రి తెలిపారు

rajadhanivartalu.com



# హజ్ యాత్రికులకు ఘన స్వాగతం పలికిన మంత్రి ఫరూక్



హజ్ యాత్రను ముగించుకొని ఆంధ్రప్రదేశ్ కు తిరిగి వచ్చిన హజ్ యాత్రికులను గన్నవరం ఎయిర్పోర్ట్ నందు వారికి ఘన స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ హాజయాత్రికులకు ఎటువంటి కష్టం రాకుండా ఎటువంటి ఆటంకాలు రాకుండా వారికి కావాల్సిన సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఈరోజు హజ్ యాత్రను ముగించుకొని విజయవంతంగా తిరిగి వచ్చిన హజ్ యాత్రికులకు మంత్రివర్యులు ఫరూక్ ఘనంగా వారికి స్వాగతం పలికారు .

ఈ సందర్భంగా హజ్ యాత్రికులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని వారికి మా హజ్ యాత్రికుల కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ , మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హర్షవర్ధన్ ఐఏఎస్ , హజ్ కమిటీ సీఈవో అబ్దుల్ ఖాదర్ , టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్, రాష్ట్రప్రదన కార్యదర్శి ఎండి ఫతాఉల్లా ముస్లిం మత పెద్దలు మౌలానా హుస్సేన్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ, తదితరులుపాల్గొన్నారు.

rajadhanivartalu.com

# మధ్యాహ్నం ఇస్కాన్ ఆధ్వర్యంలో మంగళగిరి లో జరుగు జగన్నాధ రధయాత్ర కు ముఖ్య అతిధి గా హాజరు కానున్న మంత్రి నారా లోకేష్

**11.07.24 మధ్యాహ్నం 2 గంటలకు మంగళగిరి పట్టణంలోని బస్ స్టాండ్ సెంటర్ వద్ద నుండి ఇస్కాన్ ఆధ్వర్యంలో జరుగు జగన్నాధ రధయాత్ర కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మాత్యులు, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.**

# పెండింగ్ మెస్ చార్జీలు విడుదల చేస్తాం




**పెండింగ్ మెస్ చార్జీలు విడుదల చేస్తాం**

**వసతి గృహాల్లో ఖాళీలు త్వరలో భర్తీచేస్తాం**

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**రాజధాని వార్తలు, అమరావతి:** సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలకు పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని,వసతి గృహాల్లో ఖాళీలు భర్తీ చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.వెలగపూడిలోని సచివాలయంలో మూడవ రోజు మంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఎస్.ఎఫ్.ఐ విద్యార్ధి సంఘ నాయకులు,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు వివిధ వర్గాల ప్రజలు మంత్రిని కలిసి వినతి పత్రాలు అందించారు.

ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు తమ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.వైసీపీ 5 ఏళ్ల పాలనలో సాంఘిక సంక్షేమ శాఖ వ్యవస్థ అంద పాతాళంలోకి వెళ్లిపోయిందని, కనీసం తమకు వేతనాలు కూడా సరిగా ఇవ్వలేదన్నారు. సరిపడా ఉద్యోగులు లేక ప్రిన్సిపాళ్లకు అధనంగా ఇతర ప్రాంతాల్లో మరొక పాఠశాలకు ఇన్చార్జిగా నియమించడంతో పని భారంతో ఇబ్బందులు పడుతున్నామని, ఖాళీలు భర్తీ చేయాలని మంత్రిని కోరారు. గత ప్రభుత్వంలో కనీసం తమ సమస్యలు కూడా చెప్పుకునే వీలు ఉండేదని కాదని మంత్రికి తెలిపారు.ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ....త్వరలో ఖాళీలు భర్తీచేస్తామని, సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలకు, పూర్వ వైభవం తీసుకొస్తామని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి అన్నారు.

అనంతరం ఎస్.ఎఫ్.ఐ విద్యార్థులు మంత్రిని కలిసి వసతి గృహాల్లో మెస్ చార్జీలు పది నెలలుగా బకాయిలు ఉన్నాయని పెండింగ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, వసతి గృహాల్లో విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ అందజేయాలని ప్రతి నెల మెడికల్ క్యాంపులు నిర్వహించాలని మంత్రిని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని మా ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తామని విద్యార్థులకు ఏ లోటు లేకుండా చూస్తామనిమంత్రిఅన్నారు.

rajadhanivartalu.com

# అంతర్జాతీయ ప్రమాణాలతో జూ పార్కుల అభివృద్ధి



**పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన**

**అరుదైన జంతువుల దిగుమతి, ప్రదర్శనపై దృష్టి**

**కొత్త జూ పార్కుల ఏర్పాటుకు నివేదికలు రూపొందించండి**

**జూ పార్కుల అభివృద్ధిలో కార్పొరేట్లను భాగస్వాముల్ని చేయండి**

**కార్పొరేట్ సంస్థలను ఆకర్షించేందుకు ఉప ముఖ్యమంత్రితో తేనీటి సేవనం(టీ విత్ డిప్యూటీ సీఎం) కార్యక్రమం**

**జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 14వ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్**

**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్రంలో జంతు ప్రదర్శనశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, రాష్ట్ర అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం, తిరుపతిల్లో ఉన్న జూ పార్కులకు ఎక్కువ మంది పర్యటకులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రంలో నూతన జంతు ప్రదర్శనశాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నింగ్ బాడీ 14వ సమావేశం జరిగింది.

సమావేశంలో రాష్ట్రంలో ఉన్న జూ పార్కుల నిర్వహణ, ఆదాయ వ్యయాల వివరాలను శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అధికారులు వివరించారు. జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గౌరవ ఛైర్మన్ హోదాలో రాష్ట్రంలో జూ పార్కులు, పర్యావరణహిత పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో జూ పార్కులను అభివృద్ధి చేయాలని, పర్యావరణహిత కార్యక్రమాలతో పర్యటకులను మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు.

జూ పార్కుల అభివృద్ధికి పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో నిధులు సమకూర్చడం, అరుదైన ఆకర్షణీయంగా ఉండే జంతువులను దిగుమతి చేసుకోవడం వంటి అంశాల మీద దృష్టి సారించాలని ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా వన్యప్రాణుల సందర్శనతో చక్కటి అనుభూతులు (వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియన్స్) కలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జూ పార్కుల అభివృద్ధిలో కార్పోరేట్లను భాగస్వాముల్ని చేయాలని, పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో జూ పార్కులకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

పారిశ్రామికవేత్తలు వ్యక్తిగతంగా జంతువులను దత్తత తీసుకోవడం, అభివృద్ధికి దాతల సహకారం తీసుకోవడం వంటి కార్యచరణలు రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రమోట్ చేసేందుకు తిరుపతి, విశాఖ పర్యటనల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైతే పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను జంతు ప్రదర్శనశాలల అభివృద్ధిలో పాలుపంచుకొనేలా చేసేందుకు ఉపముఖ్యమంత్రితో తేనీటి సేవనం (టీ విత్ డిప్యూటీ సీఎం) అనే కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా కొత్త జంతు ప్రదర్శన శాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, జోన్ల వారిగా జూపార్కుల ఏర్పాటు అంశంపై నివేదిక రూపొందించాలన్నారు. పర్యాటకం, పర్యావరణహిత పర్యాటక అభివృద్ధికి సంబంధించిన నమూనాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని టూరిజం హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేద్దామని చెప్పారు. సమావేశంలో అటవీశాఖ పీసీసీఎఫ్ (హెచ్.ఒ.ఎఫ్.ఎఫ్.) శ్రీ చిరంజీవి చౌదరి, పర్యాటక శాఖ కమిషనర్ శ్రీ కె. కన్నబాబు, అటవీ శాఖ ఉన్నతాధికారులు శ్రీ ఎ.కె.నాయక్, డాక్టర్ శాంతిప్రియ పాండే, శ్రీ శరవణన్, డాక్టర్ ఎన్.నాగేశ్వరరావు, శ్రీ శ్రీకాంతనాథ రెడ్డి, శ్రీ సి.సెల్వం, శ్రీమతి మంగమ్మ, శ్రీమతి ఎన్.నాగరాణి, ఎస్వీ యూనివర్శిటీ వెటరినరీ డిపార్ట్మెంట్ డీన్ డాక్టర్ కె. వీరబ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

BUY / SELL CAPITAL AMARAVATI CRDA LPS PLOTS - 9440662699

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కార్యాచరణ పై చర్చా గోష్టి

**రాజధాని వార్తలు, అమరావతి:** జన చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ గుంటూరులోని రామన్నపేట ఒకటవ లైన్ లో గల జన చైతన్య వేదిక హాలులో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కార్యాచరణ పై చర్చా గోష్టిని నిర్వహిస్తున్నట్లు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రధాన వక్తగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పి.వి రమేష్ ఐఎయస్ రిటైర్డ్ ప్రసంగిస్తారు. డాక్టర్ పి.వి రమేష్ 35 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో, కేంద్ర ప్రభుత్వంలో మరియు వివిధ దేశాలలో కృషిచేసి ఆర్థిక విషయాలలో అపారమైన అనుభవాలను గ్రహించారని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జరిగే చర్చా గోష్టిలో పౌర సంస్థల, ప్రజాసంఘాల నేతలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కాముకులు అధిక సంఖ్యలో హాజరై చర్చా గోష్టిని జయప్రదం చేయాలని వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తెలిపారు.

BUY / SELL AP CAPITAL AMARAVATI CRDA PLOTS - 9440662699






https://vitap.ac.in



## మత్స్యశాఖకు పూర్వ వైభవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

- **4 వేల వేట పడవలకు శాటిలైట్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశం..**
- **మత్స్య సంపద అభివృద్ధి, ఎగుమతుల వృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి..**
- **గత ప్రభుత్వంలో మత్స్యశాఖ నిర్లక్ష్యానికి గురైంది..**
- **2014- 2019లో మత్స్యకారులకు అమలు చేసిన పథకాలు పునరుద్ధరణ..**
- **2019-24లో మత్స్యశాఖలో అమలు చేసిన కార్యక్రమాలపై పునఃపరిశీలన..**
- **గత ప్రభుత్వ డీజిల్ సబ్సిడీ బకాయిలు రూ.10 కోట్లు చెల్లించాలి..**
- **కింజరాపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ, సహకార, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి %ద% మత్స్యశాఖ మాత్యులు**

రాష్ట్రంలో మత్స్యశాఖ పరిస్థితి చూస్తుంటే చాలా బాధ కలుగుతోందని వ్యవసాయ, సహకార, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి %ద% మత్స్యశాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు విజయవాడ, పెనమలూరులోని మత్స్యశాఖ కమిషనర్ కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకారులు అందరికీ శు భాకాంక్షలు తెలిపారు.

మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటిసారిగా మత్స్యశాఖపై రివ్యూ నిర్వహించానని తెలిపారు. గత ప్రభుత్వంలో మత్స్యశాఖ ఉందా అనే విధంగా తయారు చేశారని వ్యాఖ్యానించారు. మత్స్యకారులకు డీజిల్ రాయితీ గత ప్రభుత్వంలో రూ.10 కోట్ల బకాయి ఉందని, డీజిల్ సబ్సిడీ బకాయిలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. మత్స్యశాఖలో నెలకొన్న పరిస్థితులను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానన్నారు. మత్స్యశాఖ అభివృద్ధి విషయంలో కేరళ, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలపై అధ్యయనం చేయాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించాలని మంత్రి అధికారులకు సూచించారు.

మత్స్యకార భృతిపై కీలక ఆదేశాలు..

గత ప్రభుత్వంలో మత్స్యకారులకు వేట నిషేధిత సమయంలో ఇచ్చే భృతిని నిష్పక్షపాతంగా ఇవ్వలేదని, చాలాచోట్ల అనర్హులకు అందజేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే పరిహారం, లబ్ధిదారులపై రీసర్వే చేసి 20 రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించారు. మత్స్య పరిశ్రమ ఉత్పత్తుల సామర్థ్యం పెంచాలని, ఎగుమతుల వృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. 947 కిలోమీటర్ల సుదీర్ఘ సాగర తీరం ఉన్న మన రాష్ట్రంలో మత్స్య ఉత్పత్తికి, ఎగుమతులకు ఉన్న అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.

**గత ప్రభుత్వంలో అమలు చేసిన కార్యక్రమాల పై పునఃపరిశీలన..**

గత ప్రభుత్వ హయాంలో ఐదు హార్బర్లకు టెండర్లు పిలిచి సొంతవారికే కట్టబెట్టారని, పనులు ప్రారంభించేందుకు అప్పటి ప్రభుత్వం 40 శాతం నిధులు కూడా చెల్లించిందన్నారు. రెండోసారి నాలుగు హార్బర్లను అప్పటి ఎమ్మెల్యేకు, ఆయన తమ్ముడికి ఇచ్చారని ఆరోపించారు. ఈ నాలుగింటిలో రెండు హార్బర్లు పనిచేయడం లేదని, ఈ నేపథ్యంలో.. 2019-24లో మత్స్యశాఖలో అమలు చేసిన కార్యక్రమాలపై పునఃపరిశీలన చేసి నివేదికలు అందజేయాలని సూచించారు. బుడగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం, ఓడరేవు, బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్ల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక సమర్పించాలన్నారు.

అలాగే, 2014- 2019 వరకు మత్స్యశాఖ అమలు చేసిన పథకాలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యశాఖకు సంబంధించిన ఆర్థిక పరిస్థితులపై నివేదికలు రూపొందించినట్లయితే జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో వాటికి ఆమోదం లభించేలా ప్రయత్నం చేస్తానన్నారు. వేట సమయంలో మత్స్యకారుల మధ్య తలెత్తుతున్న వివాదాల విషయంలో చర్యలు తీసుకోవాలని, మత్స్యకారులకు షెల్టర్ల నిర్మాణంపై కూడా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మత్స్యకారులకు బ్యాంకుల నుంచి లభించే రుణాలు, వాటికి సంబంధించిన వివరాలపై నివేదికలు సమర్పించాలన్నారు. విజయవాడ, కలిదిండిలో ఉన్న ఆక్వా హబ్స్ మాదిరి జిల్లా కేంద్రాల్లో కూడా హబ్స్ ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలపై పరిశీలన చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో మత్స్యకారులను అప్రమత్తం చేయడంతో పాటు వారు క్షేమంగా ఒడ్డుకు చేరుకునేలా వేటకు వెళ్లే పడవలకు శాటిలైట్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 20 వేల వేట పడవులు ఉన్నాయని, వాటిలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 4 వేల పడవలకు శాటిలైట్ సిస్టమ్‌ను పెడుతున్నామన్నారు. దశలవారీగా మిగిలిన పడవలకు కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, హార్టికల్చర్, ఆక్వాకల్చర్, మత్స్యశాఖల సెక్రటరీ శ్రీ అహ్మద్ బాబు, మత్స్యశాఖ కమిషనర్ శ్రీమతి ఎ.సూర్యకుమారి, మత్స్యశాఖ అదనపు సంచాలకులు డా.(శ్రీమతి) ఎస్. అంజలి, జాయింట్ డైరెక్టర్లు డా. వి. వెంకటేశ్వరరావు, జి. హీరా నాయక్, ఎస్.కె. లాల్ మహ్మద్, డిప్యూటీ డైరెక్టర్లు పి. మాధవీలత, పి.వి. సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ పి.వి.వి.ఎస్.ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో పరిశ్రమల ప్రతినిధులతో పర్యావరణ నిబంధనలు అమలుపై సమావేశం

- జల, వాయు, శబ్ద కాలుష్య నియంత్రణపై ఎప్పటికప్పుడు సమీక్షించాలి
- వికసిత భారత్ - 2047 లక్ష్యంలో భాగంగా కర్బన ఉద్గారాలు తగ్గిద్దాం
- సముద్రపు కోత సమస్యపై సమగ్రంగా అధ్యయనం చేయాలి
- పర్యావరణ పరిరక్షణ, నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- పంట కాలువల్లోకి వ్యర్థాలు విడిచిపెడుతున్న వీరభద్ర ఎక్స్ పోర్ట్స్ సంస్థకు షోకాజ్ నోటీసులు
- స్వచ్ఛమైన గాలి, నీరు పొందటం ప్రజల హక్కు
- కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమీక్షలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి: 'పర్యావరణ నిబంధనలు పారిశ్రామిక ప్రగతికి అవరోధం కాదు. పర్యావరణహితంగా పరిశ్రమలు నిర్వహించడం అవసరం. అందుకు అనుగుణంగా ఎలాంటి విధానాలు అనుసరించాలనే అంశంపై ఎప్పటికప్పుడు పరిశ్రమల నిర్వాహకులు, ప్రతినిధులకు అవగాహన కల్పించాలి. నిబంధనల అమలుని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల'ని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ఆ దేశించారు. ఇందులో భాగంగా త్వరలో పరిశ్రమల ప్రతినిధులతో పర్యావరణ నిబంధనల అమలుపై సమావేశం నిర్వహించాలన్నారు. పారిశ్రామిక కాలుష్యంపై ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు తెలియచేయడంతోపాటు, పరిశ్రమల ప్రతినిధుల సాదకబాధకాలు తెలుసుకొనేలా ఈ సమావేశం ఉండాలని తెలిపారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని తన నివాసంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

రాష్ట్రంలో కాలుష్య నియంత్రణ మండలి కార్యకలాపాలు, కాలుష్య నియంత్రణకు అనుసరిస్తున్న విధానాలతోపాటు జల, వాయు, శబ్ద కాలుష్యానికి సంబంధించిన గణాంకాలను అధికారులు వివరించారు. పర్యావరణ సంబంధిత విషయాలకు సంబంధించి 'పర్యావరణ యాప్', వెబ్ సైట్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వాయు, జల, శబ్ద కాలుష్యాలు ఏ స్థాయిలో ఉన్నాయో కూడా అందులో పొందుపరుస్తున్నట్లు వివరించారు.

- సాగర జల కాలుష్యంతో మత్స్య సంపదకు ముప్పు

ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "పారిశ్రామిక కాలుష్యాన్ని ఎప్పటికప్పుడు గుర్తించాలి. ఇందుకు సంబంధించి ఆడిట్ నిర్వహించాలి. స్వచ్ఛమైన గాలి, నీరు పొందటం ప్రజల హక్కు. సముద్ర తీరం వెంబడి ఉన్న పరిశ్రమలు వ్యర్థాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి విడిచిపెట్టడంతో మత్స్య సంపదకు ముప్పు వాటిల్లుతోంది. ఫలితంగా మత్స్యకారులు డీప్ సీలోకి వెళ్ళి వేటాడాల్సి వస్తోంది. మత్స్యకార ప్రతినిధులు పలు సందర్భాల్లో ఈ విషయంపై ఆందోళన చెందుతూ ఫిర్యాదులు చేశారు. మత్స్య సంపదతోపాటు సముద్రంలో ఉండే జల, జీవచరాలు నాశనం అవుతున్నాయి. ఈ విషయంపై పీసీబీ దృష్టి సారించాలి" అన్నారు. ఈ సందర్భంగా పరవాడ ఫార్మా సంస్థల మూలంగా తాడి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రస్తావించారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత గురించీ, ఇందుకు సంబంధించి ఉన్న నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ఈ సందర్భంగా పట్టణాలు, నగర పాలక సంస్థల్లో మురుగు నీటి నిర్వహణపై చర్చించారు. మురుగు నీటి నిర్వహణ ప్లాంట్ల ఏర్పాటు, వాటికి అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించాలన్నారు.

నిర్మాణ రంగంలో వచ్చే వ్యర్థాలను, నిర్మాణాల కూల్చివేత తరవాత వచ్చే వ్యర్థాలను కూడా నిబంధనలకు అనుగుణంగా పారవేయడంపై అవగాహన కల్పించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సిమెంట్ కంపెనీలు పర్యావరణ నిబంధనలు ఏ మేరకు అమలు చేస్తున్నాయో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

- సముద్రపు కోత ఆందోళనకరం

సుదీర్ఘ సాగర తీరం ఉన్న మన రాష్ట్రంలో సముద్రపు కోత ఆందోళనకరంగా ఉందని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఉప్పాడ సముద్రపు కోతకు సంబంధించిన ఇటీవల పరిశీలించిన అంశాలపై చర్చించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో సుమారు 70 కిమీ సముద్రపు కోతకు గురైందని అధికారులు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తీరంలో 31శాతం మేర సముద్రపు కోతకు గురైందని తెలిపారు. సముద్రపు కోత, పర్యవసానాలు, కోత అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులతో అధ్యయనం చేయించాలని ఉప ముఖ్యమంత్రివర్యులు ఆదేశించారు.

- వీరభద్ర ఎక్స్ పోర్ట్స్ సంస్థకు షోకాజ్ నోటీసులు

కాకినాడ జిల్లా గురజనాపల్లిలో ఉన్న వీరభద్ర ఎక్స్ పోర్ట్స్ సంస్థ పర్యావరణ నిబంధనలు ఉల్లంఘిస్తున్న విషయాన్ని ఈ సమీక్షలో చర్చించారు. ఈ సంస్థ రోజుకి 25 టన్నుల ఉత్పత్తికి అనుమతులు పొంది 56 టన్నులు ఉత్పత్తి చేస్తున్నట్లు గుర్తించామని అధికారులు వివరించారు. ఈ సంస్థ నుంచి వచ్చే వ్యర్థ జలాలు, ఆక్వా వ్యర్థాలు నిర్వహణకు అక్కడి ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ సామర్థ్యం సరిపోదని.... అక్కడి వ్యర్థాలను బైపాస్ చేస్తున్నారని అధికారులు తెలిపారు. ఇంత సామర్థ్యంతో అక్కడి ప్లాంట్ పని చేయాలంటే మరో 11 ఎకరాలు కూడా ఉండాలనీ, కానీ తక్కువ విస్తీర్ణంలోనే సంస్థను నడిపిస్తున్నారని వివరించారు. రొయ్యలను వలిచే ప్రక్రియలో సైతం ఈ సంస్థ నిబంధనలు విరుద్ధంగా పని చేస్తోందని... పరిసర గ్రామాల్లో చిన్న చిన్న యూనిట్స్ ద్వారా వలిపించి ఆ వ్యర్థాలను అక్కడే పారవేస్తున్నట్లు గుర్తించామని ఉప ముఖ్యమంత్రివర్యుల దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. ఈ వ్యర్థాలను స్థానికంగా పారవేయడం వల్ల కాలుష్యం పెరగటం, గ్రామాలలో వివాదాలు తలెత్తుతున్నాయని తెలిపారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ "ఈ సంస్థ వ్యర్థ జలాలను పంట కాలువల్లోకి విడిచిపెడుతున్న విషయాన్ని ఆ ప్రాంత రైతులు ఇప్పటికే ఆందోళనలో ఉన్నారు. ఈ సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేసి 15 రోజుల్లోగా వివరణ తీసుకోండి. అక్కడ జరుగుతున్న నిబంధనల ఉల్లంఘనపై లోతుగా విచారణ చేపట్టాలి" అని ఆదేశించారు.

- ప్రధాని మోదీ లక్ష్యంలో భాగం కావాలి

వికసిత భారత్ 2047 అనేది ప్రధాని మోదీ లక్ష్యం ఎంతో విస్తృతమైనదని, పారిశ్రామిక, రవాణా రంగ ప్రగతిలో భాగంగా కర్బన ఉద్గారాలు తగ్గించడం కూడా అవసరమని, ఇందుకు అనుగుణంగా పీసీబీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. దీనిపై ప్రత్యేకంగా చర్చించాలని, మన రాష్ట్రం మోదీ గారి లక్ష్యంలో భాగమై, కర్బన ఉద్గారాలు తగ్గించడంలో ముందంజలో ఉండాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి బి.శ్రీధర్, మండలి ముఖ్య అధికారులు ఎన్.వి.భాస్కరరావు, కె.శ్రీరామమూర్తి, పి.ప్రసాదరావు, ఎం.రాజశేఖర్ తదితరులుపపాల్గొన్నారు

## నిర్మాణ రంగాన్ని పునరుద్ధరిస్తాం

- అందరికీ అందుబాటులో ఉచితంగా ఇసుక
- మూడు మాసాల్లో ఉచిత ఇసుక పాలసీని రూపొందిస్తాం
- నిర్మాణ రంగాన్ని పునరుద్దరిస్తాం, అందరికీ ఉపాధికల్పిస్తాం
- రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి: రానున్న మూడు మాసాల్లో ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చి ఉచితంగా ఇసుకను అందరికీ అందుబాటులో ఉంచుతామని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంధ్ర పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమల్లోకి తేవడం ద్వారా నిర్మాణ రంగాన్ని పునరుద్దరించి, ఆ రంగంపై ఆధారపడిన కార్మికులు అందరికీ పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉన్నారన్నారు. ఇందుకై రానున్న మూడు మాసాల్లో మార్గదర్శకాలను రూపొందించి పటిష్టమైన ఉచిత ఇసుక విధానాన్ని రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం అనుసరించిన ఇసుక విధానం వల్ల రాష్ట్రంలో నిర్మాణ రంగమంతా కుధేలు అయిందని, ఆ రంగంపై ఆధారపడ్డ 40 రంగాలకు చెందిన కార్మికులు రోడ్డున పడటం జరిగిందన్నారు. ప్రైవేటు ఏజన్సీలకు గత ప్రభుత్వం ఇసుకను అమ్ముకోవడం ద్వారా ఆధాయాన్ని సమకూర్చుకునే అంశంపైనే దృష్టి సారించడం వల్ల కోట్లాది మంది కార్మికులు ఎంతగానో నష్టపోయారన్నారు. అటు వంటి పరిస్థితులు రాష్ట్రంలో పునరావృతం కాకుండా ఉచితంగా ఇసుకను అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చి నిరంతరాయంగా నిర్మాణ రంగం కొనసాగేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన ఇసుక విధానాన్ని నిలుపుదల చేయడంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

rajadhanivartalu.com

## పోలీసులు వద్ద న్యాయం జరగడం లేదయ్యా..!

- **రక్తమోడుతున్న గాయాలతో న్యాయమూర్తి ఎదుటకు బాధితుడు!**
- **వెంటనే ఆస్పత్రికి తీసుకువెళ్లాలని న్యాయమూర్తి ఆదేశం**

కాకినాడ : తనపై నలుగురు వ్యక్తులు చాకుతో దాడి చేశారని, పోలీసులు వద్ద న్యాయం జరగడం లేదని, రేచర్లపేటకు చెందిన ఓ వ్యక్తి రక్తమోడుతున్న గాయాలతో కాకినాడ రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎం.ప్రసన్నలక్ష్మి ఎదుటకు వచ్చాడు. దీంతో వెంటనే అతన్ని ఆస్పత్రికి తీసుకెళ్లాలని ఆమె పోలీసులను ఆదేశించారు.

వివరాల్లోకి వెళ్తే.. రేచర్లపేటలో ఒక స్థల విషయంలో కుంచే ప్రభుతేజకి అదే ప్రాంతానికి చెందిన వారికి మధ్య కొంతకాలంగా గొడవ జరుగుతోంది. ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. కుంచే ప్రభుతేజ ఒక స్థలం విషయంలో మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించి, దాడి చేసిన కేసులో 2021లో టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆ కేసు విచారణలో భాగంగా బుధవారం కాకినాడ రెండో అదనపు జూనియర్ సివిల్ కోర్టుకి నిందితుడు ప్రభుతేజ హాజరు కావాలి. అయితే కోర్టుకి వస్తుంటే నలుగురు వ్యక్తులు తనపై దాడి చేశారంటూ..రక్తమోడుతున్న గాయాలతో నిందితుడు ప్రభుతేజ కోర్టుకు హాజరయ్యాడు. వెంటనే అస్పత్రికి తీసుకెళ్లాలని పోలీసులను న్యాయమూర్తి ఆదేశించారు. ఈ ఘటన అనంతరం న్యాయమూర్తి బెంచ్ దిగి చాంబర్‌లోకి వెళ్లారు.

## బాలిక హత్యోదంతంపై చలనం లేని హెూంమంత్రి

- **వైయస్ఆర్‌సీపీ మహిళా అధ్యక్షురాలు వరుదు కల్యాణి ఫైర్**

విశాఖ: బాలిక హత్యోదంతంపై హెూం మంత్రి అనితకు చలనం లేదని, మహిళల రక్షణ ఇలాగేనా అని వైయస్ఆర్‌సీపీ మహిళా అధ్యక్షురాలు వరుదు కల్యాణి ప్రశ్నించారు. పదమూడేళ్ల బాలిక దర్శినిని దారుణంగా హత్యచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె డిమాండు చేశారు. వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కల్యాణి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లేపల్లి సుభద్ర బుధవారం వారిరువురు రాంబిల్లి మండలం కొప్పుగొండుపాలెంలోని దర్శిని ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన లేఖను డీఎస్పీకి అందజేశారు.

రాష్ట్ర హెూంమంత్రి అనిత సొంత జిల్లాకు చెందిన బాలికను హత్యచేసి ఐదురోజులైనా పట్టించుకోవడం లేదని కళ్యాణి, సుభద్ర ప్రశ్నించారు. బెయిల్‌పై ఉన్న నిందితుడు సురేష్ నుంచి ప్రాణహాని ఉందని బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేసినా బాలికను రక్షించలేకపోవడం బాధాకరమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మహిళా చట్టాలు, మహిళల రక్షణ గురించి మాట్లాడిన అనిత ఇప్పుడేం చేస్తున్నారని.. మహిళల రక్షణ ఇలాగేనా అని వారు ప్రశ్నించారు.

ఇప్పటివరకూ బాలిక కుటుంబీకుల్ని పరామర్శించేందుకు హెూంమంత్రి రాకపోవడం దారుణమన్నారు. దిశ యాప్, దిశ పోలీస్‌స్టేషన్లను మార్చడంలో ఉన్న శ్రద్ధ మహిళలను రక్షించడంలో ఎందుకు లేదన్నారు. మృతురాలి కుటుంబీకులకు ప్రభుత్వం రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాలిక హత్య విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలన్నారు. వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## అది శ్వేతపత్రం కాదు...

వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంపై నిందల పత్రం
సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ధ్వజం
శ్వేతపత్రం పేరుతో వైయస్ఆర్‌సీపీపై చంద్రబాబు నిరాధార ఆరోపణలు
అమరావతి ప్లాన్ నాది, విజన్ నాది అన్న చంద్రబాబు ఎందుకు నిర్మించలేదు?
టీడీపీ హయాంలో అమరావతికి ఖర్చు చేసింది కేవలం 5 వేల కోట్లే
రాజధాని ప్రకటనకు ముందే టీడీపీ నేతల 4 వేల ఎకరాల భూపందేరం వాస్తవం కాదా?
రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలి
బాబు చేసిన అప్పులను తీరుస్తూ అమరావతి అభివృద్ధి చేసింది వైయస్ఆర్ సీపీ ప్రభుత్వమే
సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణం, లైట్లు వేసింది మా ప్రభుత్వమే
ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్, అంగన్వాడీ సెంటర్లు, స్కూళ్లు, వెల్నెస్ హెల్త్ సెంటర్లు, రోడ్లు నిర్మించాం
వెస్ట్రన్ బైపాస్‌ను చంద్రబాబు అడ్డుకున్నారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో నిర్మాణం పూర్తికావొచ్చింది. ఇది వాస్తవం కాదా?
అమరావతి ప్రాంతానికి ఇతర ప్రాంతాలతో ఈ వెస్ట్రన్ బైపాస్ ద్వారా అనుసంధానం జరిగింది వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలోకాదా?
అమరావతి సాకుతో విజయవాడ, గుంటూరు సహా ఈ రెండు ఉమ్మడి జిల్లాల్లోని పట్టణాలను నిర్లక్ష్యం చేయడ వాస్తవం కాదా?
వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలోనే విజయవాడ నగరం అభివృద్ధి చెందలేదా?
మీరు అసంపూర్తిగా వదిలేసిన ఫ్లైఓవర్లను పూర్తిచేసి, మరోదాన్ని కొత్తగా నిర్మించలేదా?
కృష్ణా నది రిటైనింగ్ వాల్ పూర్తిచేసింది మా ప్రభుత్వమే కదా?
అమరావతిలో పేదలకు ఇచ్చిన ఇళ్లపట్టాల గురించి చంద్రబాబు ఎందుకు మాట్లాడరు?
వాస్తవాలు దాచి ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని చంద్రబాబుకు హితవు

తాడేపల్లి: రాజధాని అమరావతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసినది శ్వేతపత్రం కాదని, అది పచ్చపత్రం, వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం మీద నీలాపనిందలు వేసే పత్రం అని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. నిరాధార ఆరోపణలతో అభియోగాలు మోపుతూ 5 ఏళ్ల కాలంలో వైఎస్ఆర్‌సీపీ అమరావతి నిర్మాణాన్ని అడ్డుకుందంటూ అసత్య పత్రం విడుదల చేశారని మండిపడ్డారు. తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

అమరావతిపై బాబు ఎందుకు ఖర్చు చేయలేదు?
అమరావతిపై చంద్రబాబు ప్రజెంటేషన్ ఆధారాలు లేకుండా రాజకీయ కోణంలో సాగిందని ఆదిమూలపు సురేష్ అన్నారు. గత 5 సంవత్సరాల్లో ముఖ్యమంత్రిగా పని చేసిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి హయాంలో అమరావతిలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆక్షేపించారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో 5 ఏళ్ల కాలంలో అనేక నిర్మాణాలు చేశామన్నారు. ఒక ప్లాన్ ప్రకారం అమరావతి స్మార్ట్ సిటీ, కోర్ క్యాపిటల్, ఆలిండియా సర్వీసెస్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్స్, అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణం, రోడ్లు.. ఇవన్నీ ముందుకు తీసుకెళ్లామని స్పష్టం చేశారు. టీడీపీ ప్రభుత్వం తీర్చకుండా పోయిన అప్పులు, బకాయిలు తీర్చే కార్యక్రమం చేశామన్నారు. ఈ ప్లాన్ నాది, ఈ విజన్ నాది అని చెప్పిన చంద్రబాబు.. అమరావతి పూర్తి చేయడానికి ఎందుకు పరిపూర్ణంగా నిధులు ఖర్చు పెట్టలేదని సురేష్ ప్రశ్నించారు. ఇన్ సైడర్ ట్రేడింగ్ పై ఆధారాలతో చూపించామన్నారు. చంద్రబాబు పదే పదే సంపద సృష్టిస్తానంటున్నారని, అందరికా, కొందరికే సృష్టిస్తారా? ఇది అందరి రాజధానా? కొందరికేనా అని నిలదీశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, అధికార వికేంద్రీకరణలో భాగంగా మూడు రాజధానుల విధానాన్ని ప్రకటించి, అందులో అమరావతికూడా భాగం చేసి అభివృద్ధి దిశగా అడుగులేశామన్నారు.

కొత్త ఎస్టిమేషన్లతో బాబు మాయాజాలం
మళ్లీ కొత్తగా రూ.54 వేల కోట్లతో ఎస్టిమేషన్ ను చంద్రబాబు తాజాగా తీసుకొచ్చారని సురేష్ తెలిపారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా నీతి ఆయోగ్ కు రూ.1.09 లక్షల కోట్లతో ఎస్టిమేట్ తయారు చేసి గ్రీన్ ఫీల్డ్ క్యాపిటల్ నిర్మాణం చేస్తామని చెప్పారన్నారు. అప్పటికి లక్ష కోట్లుపైనే అని, ఇది ఇవ్వాళ్టికి మరింత పెరిగిందని, రానురాను పెరుగుతూ పోతుందన్నారు. రాష్ట్రంలో ఒకచోటే ఇంత డబ్బు పెట్టలేమని తాము చెప్పాని, అమరావతి అభివృద్ధితోపాటు, ఇతర ప్రాంతాల అభివృద్ధినీ ఆకాంక్షించామన్నారు. ఆదిశగా తాము ముందుకు అడుగులేశామన్నారు. కాని ఆ ఐదేళ్లలో చంద్రబాబు ఏమీ చేయలేకపోయారన్నారు. రాజధానిలో భూములు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ, ల్యాండ్ పూలింగ్ లో ఉన్న ప్రతి ఒక్కరికీ కూడా రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేకపోయారన్నారు. దీనిపై చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు. రోడ్లు, వాటర్ సప్లయ్, మౌలిక సదుపాయాలను డెవలప్ చేయలేకపోయారని, పేపర్ పైన రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే రైతులు చేసుకోబోమని చెప్పారన్నారు. రాజధాని కడతానన్న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చివరకు రైతులకు ప్లాట్లు కూడా ఇవ్వలేకపోతే ఆ తప్పు ఎవరిదని ప్రశ్నించారు. ఇది ఎవరి చేతగాని తనం, ఎవరిని నిందిస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రజెంటేషన్ లో రూ.51,687 కోట్లతో ఎస్టిమేట్లు వేసి ఇంత కావాల్సి వస్తుందని చెప్పారన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిన్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

## BUY / SELL CAPITAL AMARAVATI CRDA LPS PLOTS - 9440662699


# రాష్ట్ర ఆర్థికమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పయ్యావుల కేశవ్



అమరావతి,11 జూలై: రాష్ట్ర ఆర్థిక,ప్రణాళిక,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా పయ్యావుల కేశవ్ గురువారం రాష్ట్ర సచివాలయం రెండవ భవనంలోని చాంబరులో ప్రవేశించి వేద పండితుల ఆశీర్వచనాల మధ్య పూజా కార్యక్రమాల అనంతరం మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శులు డా.కెవివి. సత్యనారాయణ,జానకి,వినయ్ చంద్,చీఫ్ కమీషనర్ స్టేట్ ట్యాక్సెస్ గిరిజా శంకర్,ఆర్థిక శాఖ స్పెషల్ సెక్రటరి కె.ఆదినారాయణ,డైరెక్టర్ ట్రెజరీస్ మోహన్ రావు,ఇతర అధికారులు,పలువురు,ఎపిజిఎల్ఐ డైరెక్టర్ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే మా ఎజెండా

ధర్మవరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాడమే నా లక్ష్యం
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

అభివృద్ధి ప్రజా సంక్షేమమే ఏజెండాగా నియోజవర్గాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్తానని మంత్రి సత్య కుమార్ తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ నాయకులు చిలక మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా నియోజకవర్గంలోని తమ శాఖలలో జరుగుతున్న పనుల వివరాలను ప్రగతిని అధికారులు నివేదిక రూపంలో మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఆంధ్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధర్మవరం నియోజకవర్గాన్ని ప్రథమ శ్రేణిలో నిలిపేందుకు అభివృద్ధి మార్కులు చూపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసి సొంత పథకాలకు వాడుతుందని విమర్శించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పనులలో వైకాపా నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడి దోచుకున్నారని తెలిపారు. అధికారులతో సమన్వయంతో పనిచేసి నియోజకవర్గం అభివృద్ధి వైపు నడిపిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ తదితరులు పాల్గొన్నారు




Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan